## ఎమ్మెల్యే ఊరేగింపులో యువకుడి వీరంగం

**పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

**నందిగామ, జూన్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేయడానికి నందిగామకు వచ్చిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. నందిగామ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు క్రేన్‌సహాయంతో భారీగజమాల వేశారు. అదేసమయంలో నందిగామ గ్రామానికి చెందిన ఓ యువకుడు రెండువైపులా చాకును తలపించే రీతిలో చేతిలో పట్టుకొని జనసమూహంలోకి వచ్చాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని ఆపడానికి ప్రయత్నించినా వారివల్ల కాలేదు. పరిస్థితిని గమనించిన నందిగామ ఎస్ఐ యాదయ్య వీరంగం సృష్టించిన యువకుడిని గట్టిగా పట్టుకొని అతని వద్దనున్న మారణాయుధాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈతతంగంతో కాసేపు అక్కడున్న వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. సాహసోపేతంతో ఎస్సై కావలి యాదయ్య ప్రదర్శించిన తీరుపట్ల పలువురు ప్రశంసల జల్లు కురిపించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యేభూమి పూజ

**నందిగామ, జూన్ 9, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపిడివో సుమతి, ప్రముఖ పారిశ్రామికవేత్త గోవర్ధన్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీసర్పంచులు కొమ్ము కృష్ణ, పాండురంగా రెడ్డి, ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చాకలి నరసింహులు, కావలి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, ఖయ్యాని వీరేం దర్‌గౌడ్, మంకాల శ్రీశైలం, సాలయ్య, పిట్టల రాములు, చికూర్తి సుదర్శన్, మహబూబ్, అన్వర్ భాష, జాలగూడెం రాజు, పాత్లావత్ శ్రీనునాయక్, శివగళ్ళ సుమన్, సాములయ్య, తుమ్మల నరసింహులుయాదవ్, అడ్వకేట్ అంజు, ప్రభయ్య, ఎంబడి అంజియాదవ్, నడికూడ శ్రీను, ఎర్రగుంట బాలరాజ్, చిరంజీవి తదితరులున్నారు.

## బిఎల్‌ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:**
బూత్‌స్థాయి అధికారులకు(బిఎల్‌వో)గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికార సి.సుదర్శన్‌రెడ్డి సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఈవో మాట్లాడుతూ.. 1200లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇది వరకు 1500 మంది ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీలోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేనిపక్షంలో అంగన్‌వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్ఎస్ఆర్-2025 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15వ తేదీలోపు తమకు వివరాలు సమర్పించాలని సిఈవో సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో సంగీత, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కావలసిన సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరి శుభ్రంగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అత్యవసర విభాగాల ు ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్యసేవల ు అందించేవిధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దు కునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా మరమ్మతులు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్‌కుమార్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఆసు పత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి: ఎంపి


**-మండల ప్రధాన కార్యదర్శిగా భాస్కర్**



ఎంపి రాజేందర్‌ను కలిసిన బిజెపి మండల కార్యవర్గం

**ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో భారతీయ జనతాపార్టీ పటిష్టత కోసం నూతన కార ్యవర్గం సమష్టిగా కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండల బిజెపి నూతన కమిటీని మండలశాఖ అధ్యక్షులు బసవరాజుగౌడ్ నియమించగా సోమవారం మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను ఆయననివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపితోపాటు నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. కీలక పదవైన ఘట్‌కేసర్ మండల బిజెపి ప్రధానకార్యదర్శిగా ఏదులాబాద్‌కు చెందిన పోలు భాస్కర్‌ను నియమించారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మండల అధ్యక్షులు బసవరాజుగౌడ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎరుపుల జయ, ఉదారి కృష్ణయాదవ్, బేల సురేశ్, పాముకుంట్ల బాల్‌రాజ్, ప్రధానకార్యదర్శులు పోలు భాస్కర్, గోబరి మన్యం, కార్యదర్శులు మాయ నరేశ్, చింతకింది సుధాకర్, కానుగంటి ఊర్మిళ, వియ్యపు రమేశ్‌నాయుడు, కోశాధికారి మండల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు విజయవంతం



నందిగామలో రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నందిగామ, జూన్ 9, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ రాజేశ్వర్ అధ్యక్ష తన జరిగిన రెవెన్యూసదస్సు విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీర్లపల్లి శంకర్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. లోపభూయిష్టమైన ధరణి స్థానంలో భూభారతి వచ్చిందని, భూభారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపిడివో సుమతి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, రైతులు, గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**-రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క. పాల్గొన్న కలెక్టర్, అధికారులు తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్‌నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి సీతక్క సిఎస్‌కె. రామకృష్ణారావుతోకలిసి బడిబాట, ఇందిరామహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువులోపు మహిళాశక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళాసంఘాలు సమర్థవంతంగా నిర్వహించాయని, 90శాతం 12లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్‌ల స్టిచ్చింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని అభినందించారు. మిగతా పది శాతం పనులనుకూడా వేగంగా జరిపించాలని, విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోటిమంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళాసంఘాల ద్వారా పెట్రోల్ పంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలలో మహిళాసంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగుపడుతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీకి అద్దె బస్సులు నడపటం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవంబర్‌నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరామహిళాశక్తి భవనాలు పూర్తిచేయాలని ఈమహిళాశక్తి భవనాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మహిళాసంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునఃప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమికవిద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ... వందశాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు లక్ష12వేలమంది ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతులపై విజయవంతంగా శిక్షణ అందించామని అన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటిరోజు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పిల్లలకు ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలసంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ బడులను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పనితీరు మెరుగుపడేలా నాణ్యమైన విద్యాబోధన జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికీ కుట్టు కూలీ 75 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, పిడి, డిఆర్‌డిఏ శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, సంబంధిత అదికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్ సత్వరమే అందించాలి

**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**




వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:**
పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంల ు అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి మార్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం, యుడిఐ కింద మూల్యాంకనం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా చేపట్టాల్సిన విధి విధానాలపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళాశక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ, జిల్లాలోని పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు అందించేందుకు 65వేల యూనిఫాంలు అవసరమని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మిగతావి పాఠశాల పునః ప్రారంభంలోపు పూర్తిచేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ మహిళాశక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళల ు ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలను ఆయన స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 64 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హులకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసుచంద్ర లతో కలసి విజ్ఞప్తుల ు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల ు సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొ నుగోలు కేంద్రాల ు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి ప ుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవె న్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్ష న్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డులు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

## భూసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

**-కీసర ఆర్‌డిఓ**

**-అంకుశాపూర్‌లో 63 ధరఖాస్తులు**



వినతిపత్రం స్వీకరిస్తున్న కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం ద్వారా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి వచ్చి రెవెన్యూసదస్సును పరిశీలించి రైతులనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ భూముల సమస్యలపై రైతులనుంచి 63 దరఖాస్తులను స్వీకరించారు. మ్యుటేషన్, వారసత్వమార్పిడి, పిఓబి నుంచి తొలగింపు, పెండింగ్ విరాసత్ తదితర సమస్యలపై రైతులు దరఖాస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ తహసీల్దార్ డిఎస్.రజిని, గిర్దావర్ డి.కావ్య, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సిబ్బంది విఠల్, మంజుల, చంద్రకాంత్, లావణ్య, మాజీవార్డుసభ్యులు చింతకింది వేణుగోపాల్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఓకు వినతి



ఎంపిడివో వినపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**చౌడపూర్, జూన్ 9, ప్రభాతవార్త:**
పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని చౌడపూర్ మండలపరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సోమవారం మండల ఎంపిడిఓ సోమలింగంకు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీపరిధిలో పెండింగ్‌లో ఉన్నటువంటి నిధులను వెంటనే విడుదలచేయాలని, పంచాయతీ నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్, తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ తదితర ఖర్చులకు వెంటనే నిధులు విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సూపరిం టెండెంట్ రమేష్, ఇంచార్జ్ ఎంపిఓ రాజిరెడ్డి, పలువురు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గజమాలవేసి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**నందిగామ జూన్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడానికి సోమవారం నందిగామ గ్రామానికి వచ్చిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నందిగామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు సంయుక్త ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. జన హృదయ నేత, అనుక్షణం నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే నందిగామ కు చేరుకోగానే అభిమానులు భారీ క్రేన్ సహాయంతో గజమాల వేశారు, దారిపొడవునాటపాకాయలుకాల్చి సాదార పూర్వకంగా ఆహ్వానించారు. ముఖద్వారంలోఉన్న అంబేద్కర్, మహాత్మగాంధీ, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వీర్లపల్లి శంకర్‌కు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

## వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దౌల్తాబాద్, జూన్9, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈర్లపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బసంత్ అన్నారు. సోమవారంరోజు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరికివారు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎలాంటి అంటూవ్యాధులు సోకకుండా ఉండేందుకు ఎవరికివారు ప్రత్యేకశ్రద్ధవహించిపరిసరాలనుశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. తడి, పొడి చేత్తను గ్రామ పంచాయితీ నుండి ఇచ్చిన డబ్బాలలో వేరువేరుగా వేసి గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు.

## కోడి పందాల స్థావరం పై దాడి: పలువురు అరెస్ట్



**ఆదిభట్ల జూన్ 6 ప్రభాతవార్త:** కోడిపందాల స్థావరం పై దాడి చేసి పనులు అరెస్టు చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిభట్ల ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఒకటి గంటలకు మనేగూడ ఎం ఎం కుంట గ్రామ ప్రాంతంలోని సర్వే నెంబర్ 541 గల మరి యాదిరెడ్డి భూమి వద్ద బహిరంగ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతున్నారని, వాటి కాళ్లకు కత్తులు కట్టి పందాలు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీసులు అప్రమత్తమై అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి వారు ఆడుతున్న స్థలంపై దాడి చేసివారిని పట్టుకున్నారు. మొత్తంగా 19మంది వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఐదు పందెం కోళ్ళు, 19540 నగదు 17 మొబైల్ ఫోన్లు ఒక కీప్యాడ్ మొబైల్, 12 కత్తులు మూడుతాళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ 19 మంది వ్యక్తులు డబ్బులు బెట్టింగ్ ద్వారా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నవరణ చట్టం 2017 నిబంధనకు విరుద్ధంగా వీరు పందెం నిర్వహించడంతో వారందరి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గుర్రంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



**జిల్లేడుచౌదరి గూడెం, జూన్9, ప్రభాతవార్త :** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభ్యున్నతికోసం నిరంతరంపనిచేసే ప్రభుత్వ మని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజరు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## డిఎస్ఆర్ యాప్‌ను తొలగించాలి

**తలకొండపల్లి జూన్9, ప్రభాతవార్తతలకొండపల్లి :** మండల పరిధిలోని ఆయాగ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలుపుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన డిఎస్ఆర్ యాప్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారంనాడు మండల పరిషత్ ఎంపీడీవో శ్రీకాంత్‌కువినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ అందరు పంచాయతీ కార్యదర్శులతో జేపీసీ ఏర్పాటు అందరు పంచాయతీ కార్యదర్శులతో జేపీసీ ఏర్పాటు చేసుకొని డిఎస్ఆర్ యాప్ ను వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలియజేశారు. ప్రస్తుత యాప్ వల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉందని, ఈ యాప్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 11 నుంచి ఎలాంటిఆర్థిక కార్యకలాపాలు నిర్వహించబోమని వారు డిమాండు తో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో, ఎంపీవో గార్లకు అందజేశారు.

**PUBLIC NOTICE**

To whomsoever it may concern. The General Public are hereby informed that my client **Thalari Venkatesh**, S/o.Thalari Narsimulu, aged about 31 years, Occ: Business, R/o H.No.4-89, Ambedkar Nagar colony, Chevella village and Mandal, Ranga Reddy District., has filed a suit for specific performance of agreement of sale dated 19-12-2023 in respect of open plot bearing Plot No. 56 adm Ac. 145 sq. yards forming part of Sy.No.57/A and Sy.No.57/AA situated at Chandra Reddy Nagar Colony, Chevella village and Mandal, R.R. Dist., in **O.S.NO.409 OF 2025** on the file of Senior Civil Judge, Chevella and it is pending. Meanwhile the defendant **Hakeem Santhosh Kumar** & his family members are trying to alienate the said plot of land to third parties by suppressing the pendency of above suit and trying to enter into an agreement of sale. Therefore, the General Public are hereby cautioned not to deal with said persons in respect of my client's above mentioned land in any manner. In spite of this notice, in case anybody enters into any kind of transactions with said persons, they will be doing so at their own risk and peril. Any such transaction shall not be binding on my client.

Sd/- **Sri B. GURUVA REDDY,**
Advocate
Ph.No. 93904 92354

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**కొడంగల్ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయున మస్యలనుప్రభుత్వం పరిష్కరించాలని టీజీ సీపీఎస్ ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కార్యవర్గాన్నిఎన్ను కున్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షన్ లోనిలోపాలు, మ్యాచింగ్ గ్రాంట్స్ జమ కాకపోవడం, యూపీఎస్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సిఎం కృషి తో ఎడ్యుకేషన్ హబ్ గా కొడంగల్



**బొంరాస్‌పేట్ జూన్ 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో కొడంగల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా రూపుదిద్దుకుంటున్నదని వక్తలు కొనియాడారు. సోమవారం మండల కేంద్రం లని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్ లో ఆ పాఠశాల హెచ్ ఎం మండల విద్యాధికారి హరిలాల్ అధ్యక్షతన 2024- 25 సంవత్సరానికి గా ను పదవ తరగతి లో మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మండల టాప్పర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి తోపాటుగ్రామ పెద్దలు, తలిదండ్రులు మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నియోజకవర్గ విద్యార్థులకు అన్ని వసతులతో కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన విద్య ం అందించాలనే గొప్ప లక్ష్యం తో సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో జూనియర్ కళాశాలలతో పాటు ఐటిఐ, మెడికల్, నర్సింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, మహిళాడిగ్రీకలశాలల ఎఏర్పాటుచేసికొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారనికొనియాడారు.

విద్యార్థులు అవి అంది పుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. 024-25 పదవ తరగతి ఫలితాల్లో బొంరాస్‌పేట్‌కు జిల్లాలోనే 2వ స్థానం దక్కేలా విద్యార్థుల ం తీర్చిదిద్దడం గర్వంగా ఉందని అందుకు ప్రణాళిక బద్దంగా తోడ్పాటు నందించిన ఎంఈఓ హరిలాల్ తో పాటు ఉపాధ్యాయ బృందానికి వక్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బొంరాస్ పేట్ ఉన్నత పాఠశాల లో విద్య నభ్యసించిన ఎందరో పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో రాష్ట్ర స్థాయిలో గొప్ప గొప్ప హోదాలో ఉండి పేరు ప్రఖ్యాతులు పొందుతూ పాఠశాలకు పేరు తెచ్చారని వక్తలు గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొనినేటిస న్మాన గ్రహీతలు సైతం రాష్ట్ర స్థాయిలోపేర ంప్రఖ్యాతులు పొందేలా కృషి చేయాలని వక్తలు ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరం లో సైతం జిల్లా లోనే మండలానికి మొదటి స్థానం దక్కేలా ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని అందుకు వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని వక్తలు తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 16గురు టాపర్ విద్యార్థులకు సన్మానకార్యక్రమంచేసి ప్రోత్సాహం అందించడం పట్ల పాఠశాల బృందానికి వక్తలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కృషి తో అన్నివసతులతో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకుసైతంప్రతిఒక్కరూ తోడ్పాటు నందించాలని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు వక్తలు విజ్ఞప్తి చేశారు. మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 16గురు మండల టాపర్‌లకు ముఖ్యఅతిథి తోపాట ంగ్రామపెద్దలువివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు సన్మానించారు . ఈ సన్మాన కార్యక్రమంలో గండీడ్‌నర్సింలు గౌడ్, కె. రాంరెడ్డి, వెంకట్‌రాములు గౌడ్, కోవూరు విజయ్ వర్ధన్, జయకృష్ణ, బాకారం మల్లయ్య, చంద్రశేఖర్, రవీందర్‌గౌడ్, గుంజా వెంకటయ్య, అనిల్‌కుమార్, గోపాల్, భవాని, శ్రీదేవి, విజయ లక్ష్మి, శివరాజ్, కాశప్ప ఉన్నారు.

# సేంద్రీయ ఎరువుల వాడకం పెంచండి

**దోమ, జూన్9 ప్రభాతవార్త :** రైతులందరు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు సుదారాణి అన్నారు. సోవమారం నాడు దోమమండల పరిదిలోని దాదాపూర్ గ్రామములోని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమములోపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన మోతాదులో ఎరువులువాడాలని అధికంగా రసాయన ఎరువులు వాడటం వలన పర్యావరణం దెబ్బ దింటుందని, రసాయనాలు అధికంగా వాడటం వలన నేలతల్లి ఆరోగ్యం దెబ్బదింటుందని తెలిపారు. పంటలపై అదికంగా రసాయనాలుపిచికారి చేస్తె రైతులకు మేలు చేసె భూమిలో ఉన్న వానపాములు మిత్రపురుగులు చనిసోతాయని అన్నారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మణ్ మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించాలని, యూరియాఅధికంగా బాడటం వలన నేలతల్లి దెడ్డతిని దీర్ఘకాలికఉత్పాదకత తగ్గుతుందని తెలిపారు. మేలైన దిగుబడులకుతప్పనిసరిగా పంటమార్పిడి చేయాలని దింతో భూమియొక్క సారం పెరిగి పురుగులు తెగుళ్ళు యొక్క జీవిత చక్రాలు విచ్ఛిన్నం చేయబడుతాయని అన్నారు. వ్యవసాయ పరిశోదన శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ మాట్లాడుతూచెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు ఎరువు దుకాణంలోవిత్తనాలు, ఎరువులు కొన్నతరువాత తప్పనిసరిగా రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలని



తెలిపారు. రైతులకు వ్యవసాయానికి సంబందించిన సూచనలు సలహాలు అందించారు. పరిగి ఏడిఏ లక్ష్మికుమారి, దోమమండల కాంగ్రెస్‌పార్టీఅద్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి, డైరెక్టర్‌ప్రభాకర్‌రెడ్డి, దోమమండల వ్యవసాయ అధికారి ప్రబాకర్‌రావు, రాఘవేందర్‌రెడ్డి, బంగ్లాయాదయ్యగౌడ్, శాంత్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు చెన్నయ్య, బాబ్యనాయక్, సంతోష్, శ్రవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు

### రూ. 1.76 కోట్ల నిధుల కేటాయింపు

**ఆమనగల్లు, జూన్ 9, ప్రభాతవార్త:** ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతా నర్సిమ్హా తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 8 అంగన్వాడి భవనాలకు రూ.1.76 కోట్లు కేటాయించినట్లు ఆమె వెల్లడించారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గీత నరసింహ మాట్లాడుతూ. కడ్తాల మండలం మక్త మాదారం, ఆమనగల్లు మండలం చెన్నంపల్లి, తలకొండపల్లి మండలం దేవునిపడకల్, మాడుగుల మండలం జయరాం తండా గ్రామపంచాయతీలకు పంచాయతీ భవనాలు మంజూరైనట్లు గీత వివరించారు. ఈజీఎస్ ద్వారా ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఆయాభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు చోట లేకుండా ప్రజలంతా సహకరించాలని కోరారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా పరిధిలోనే శిక్షణ తరగతులు నిర్వహించాలి

**తలకొండపల్లి జూన్ 9, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా స్థాయిలో జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణా తరగతులు రంగారెడ్డి జిల్లా పరిధిలోనే నిర్వహించాలని కోరుతూ సోమవారం నాడు టి డబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ , ఆమనగల్ బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా డిపిఆర్ఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జర్నలిస్టుల శిక్షణా తరగతులు రంగారెడ్డి జిల్లా పరిధిలో కాకుండా హైదరాబాద్ నగరంలో నిర్వహించడం భావ్యం కాదని, రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఏదైనా పట్టణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు., శిక్షణా తరగతులకు హాజరయ్యే దరఖాస్తు ఫారాలు తమ వద్దే ఉన్నట్లు తెలుపుతున్నారని, జిల్లా యంత్రాంగం ఎలాంటి సంఘాల ప్రమేయం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే నిర్వహిస్తున్నందున రంగారెడ్డి జిల్లాలోని అర్హత గల అందరి జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరయ్యాయే జర్నలిస్టుల జాబితాను జిల్లా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి, నవతెలంగాణ జిల్లా స్టాపర్ మైల సైదులు, సూర్య దినపత్రిక జిల్లా స్టాపర్ గణేష్, జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, ఆమనగల్ బ్లాక్ కమిటీ గౌరవాధ్యక్షులు నరసింహ, అధ్యక్షులు దరువుల శంకర్, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి యాదగిరి తో పాటు జర్నలిస్టు లు రాజేందర్, ఇమ్రాన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా సహాయక ఉపకరణాలు

### జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయసుధ



**కొడంగల్, జూన్ 9ప్రభాతవార్త** దివ్యాంగులకుఉచితంగా సహాయక ఉపకరణాలు అందించడం జరుగుతుందిని జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి జయసుధ తెలిపారు .మహిళాశిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, సామాజికన్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్ద(అలింకో) అద్వర్యంలో జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోనిబాలికలఉన్నతపాఠశాలలో ఒకరోజు సోమ వారం దివ్యాంగులకుసహయ ఉపకరణములకై ఎంపిక శిబిరం నిర్వ హించారు. ఈరోజుశిక్షణ శిబిరానికిజిల్లామహిళాశిశుసం క్షేమ అధికారి జయసుధ హజరైమాటా ్లడారు. జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గం లోనిదివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈశిబిరానికివచ్చేప్రతి ఒక్కదివ్యాగులు సదరంసర్టిఫికెట్, బిపిఎసల్‌రేషన్‌కార్డు, యుడిఐడి, ఆధార్‌కార్డుతప్పనిసరిగాతీసుకు రావాలని తెలిపారు భారతప్రభుత్వఏడిఐపీపథకంకింద గుర్తించబడిన, అర్హతకలిగిన దివ్యాగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలైన బ్యాటరీ వీల్‌చైర్స్, మోటరైజ్డ్ ట్రైసైకిల్, హ్యాండ్ ప్రోపోల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్‌లాంటిసహాయకపరికరాలను ఈశిబిరంలోఎంపికైన దివ్యాగులకు అందించడం జరుగు తుందన్నారు .సహాయక ఉపకరణాలు పొందుటకు కనీసం40శాతం వైకల్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ రోజు ఎంపిక శిబిరానికి 154 మంది దివ్యాంగులువివిధ సహయ ఉపకరణాల కోసమైదరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. కొడంగల్ ప్రాజెక్టు సీడీపీఓ రజిత, మహిళా శిశుసంక్షేమశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్మరిలో రెవెన్యూ సదస్సు

**షాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మన్మరి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణం సర్వేకోసం డిప్యూటీ తాసిల్దార్ మధుకి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.


# అజీమ్‌ప్రేమ్‌జీ వర్సిటీలో సీటు సాధించిన జగజ్జీవనికి సత్కారం

**బొంరాస్‌పేట్, జూన్9, ప్రభాతవార్త:**

మట్టిలోమాణిక్యం జగ్జీవనని విద్యావంతుల వేదిక నేతలు అన్నారు. మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన అంజిలప్ప కూతురు జగ్జీవని అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటి నిర్వహించిన అర్హత పరీక్షలో అత్యున్నత మార్కులు సాధించి 100శాతం ఫ్రీసీటు సాధించింది.

అందుకు గా ను ఆమెకు సోమవారం మండల కేంద్రం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీవి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్‌తో పాటు ఆ సంఘ ముఖ్య నేతలు మాట్లాడుతూ ఉన్నత స్థానానికి చేరాలన్న గొప్ప సంకల్పం తో ప్రభుత్వ పాఠశాల, కళాశాల ల్లో విద్యాభ్యాసం చేసి, భారత దేశంలో అతి ప్రాముఖ్య మైనటువంటి విశ్వవిద్యాలయాల్లోని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో జగ్జీవనిసీట్ సాధించడం అభినందనీ యమని అన్నారు. సంకల్ప బలం తో సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది లేదని చెప్తూ పేదల అభ్యున్నతి కై జిల్లా కలెక్టర్ కావడమే తన లక్ష్యమంటూ తెలిపింది సన్మాన గ్రహీత జగ్జీవని.

అనంతరం టీవీవీ ముఖ్యనేతలుబాకారంచంద్రశేఖర్, గౌరారం గోపాల్, పల్నాటి అనిల్ కుమార్, లక్ష్మి, విజయలక్ష్మి, ఎం వెంకటేష్ బాకారం మల్లయ్యగార్ల ఆధ్వర్యంలో జగ్జీవనినివారి తల్లిదండ్రుల ం శాలువా పూలమాల మెమొంటోలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. జగ్జీవని బెంగళూరులో గల అజీమ్ ప్రేమ్ జీయూనివర్సిటీ లో డిగ్రీ విద్యాభ్యాస



యూనివర్శిటీలో అర్హత సాధించిన జగ్జీవనిని సన్మానిస్తున్న టీవీవీ నేతలు

ఖర్చుల నిమిత్తం విద్యావంతుల వేదికపక్షాన రూ.5000 నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి పిఏసిఎస్ మెట్లకుంట చైర్మన్ జయ కృష్ణ మాజీ ఎంపీపీ వెంకట్రాములు గౌడ్ బిజెపి నాయకులు విజయ వర్ధన్ బొమ్మరాస్ పేట దుద్యాలమండలాలవిద్యాధికారులుహరిలాల్‌విజయరామారావు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు,నాయకులు

**కేశంపేట జూన్ 9 ప్రభాతవార్త :** గత పాలకులు రైతులను కష్టాలు, నష్టాల ఊబిలో నెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల కష్టాలను తీర్చేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సును తెచ్చిందని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అన్నారు . సోమవారం కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు, గ్రామంలోని రైతులు తమ తమ భూములకు సంబంధించిన సమస్యలను డిప్యూటీ తహసిల్దార్ గీతకు వినతి పత్రాలు అందజేశారు. భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఇలాంటి సమస్యలు ఉన్నతక్షణమే పరిష్కరించి రైతులకు తగు న్యాయం జరిగే విధంగా చూస్తామని డిప్యూటీ తహల్దార్ గీత రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లు శ్రీధర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మురళి, గ్రామస్తులు అనేమోని నరసింహ, రఘు మా రెడ్డి, అనిమోని రవి, రమేష్, లింగం, మల్లేష్, చంద్రయ్య, సుజీవన్ రెడ్డి, కృష్ణయ్య, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతుగా మొదటి బహుమతి



**కేశంపేటజూన్9ప్రభాతవార్త:** ఉన్నత చదువులు చదివాడు ప్రకృతి వ్యవసాయం చేశాడు ఉత్తమ రైతుగా కేశంపేట గ్రామానికి చెందిన తిరుమణి శివకుమార్ గౌడ్ బహుమతి తెచ్చాడు. నేటి యువత ఉన్నత చదువులు చదివి లక్షల్లో సంపాదిస్తున్న తరుణంలోతాతలనాటి పకృతివ్యవసాయం వైపు మొగ్గ చూపుతున్నారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు రావాలంటే పురుగు మందుల వాడకం తప్పనిసరి అయింది. అలాంటి వాటిని తినడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నేటి సమాజానికి పకృతి వ్యవసాయం ద్వారా కల్తీ లేని మంచి ఆహారం అందించాలనే లక్ష్యంతో కేశంపేట గ్రామానికి చెందిన తిరుమని శివకుమార్ గౌడ్ తమ వ్యవసాయ పొలంలో గత కొన్ని సంవత్సరాల నుండి పకృతి వ్యవసాయం చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఆదివారం నవనిర్మాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 2025 వ సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రతిభ కనబరిచిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల యువ రైతుల గుర్తించి అత్యుత్తమ అవార్డులను అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తుండడంతో అవార్డు అందరినట్లు శివ కుమార్ గౌడ్ తెలిపారు. పకృతి వ్యవసాయం చేస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా యువత ఇలాంటి వ్యవసాయం చేయాలని ప్రోత్సహిస్తుండడం పట్ల వారు అభినందించినట్లు శివ కుమార్ తెలిపారు.

## ఐక్యంగా ఉండి అభివృద్ధి సాధించాలి



**జిల్లేడుచౌదరిగూడెం, జూన్9, ప్రభాతవార్త:** బీసిలందరు ఐఖ్యంగా అభీవృద్ధి సాధించాలని బిసి సేనా నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప అన్నారు. సోమవారం జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో బిసిసేన పూరుషుల విభాగం గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిసిసేన గ్రామకమిటీ అధ్యక్షుడిగా శ్రీకాంత్‌చారి, ఉపాధ్యక్షుడిగా కురుమ యాదయ్య, శివకుమార్, నర్సింహులు, ప్రధానకార్యదర్శిగామహ్మద్, కార్యదర్శులుగాయాదయ్య, శేఖర్, కోశాధికారిగాసాయికొండియాదవ్‌తో పాటు కొంతమందిని కార్యవర్గసభ్యులుగాఎనుకున్నారు. గ్రామాలలోనూతన కమిటీలను బిసిసేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ ఆదేశాల మేరకు ఎన్నుకుంటున్న ట్లుమండల అధ్యక్షురాలు జయశ్రీకాంత్ తెలిపారు. కురుమయ్య, యాదయ్య, లల్, వెంకట్‌రాములు, ఆంజనేయులు గణెష్, ఉన్నారు.

## గొర్రెలు మేకలకు ఉచిత టీకాలు



**షాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మత్తగూడ గ్రామంలో మేకలు గొర్రెలకు పశువైద్యాధికారులు సోమవారం ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వెయ్యి గొర్రెలు మేకలకు టీకాలు వేసినట్లు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మేకలు గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలరాజు శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాచారం, జూన్9 ప్రభాతవార్త :** గత మెంతో బాగుండేది అని పదవ తరగతి పూర్తి చేసుకుని 20 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ఆనందంగా సందడి చేస్తూ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200506 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలప్రాంగణంలో ఉదయంనుండి సాయంత్రం వరకు ఆటపాట కార్యక్రమంలో గతాన్ని స్మరించుకుంటూ ఉపాధ్యాయులతో ఆనందంగాగడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థిదశ ఎంతో ఉన్నతమైనది సునీతమైనదని ఎప్పుడైతే విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయిని పొందగలరని గుర్తు చేశారు. ఏదేమైనా నిత్యజీవితంలో నమ్ముకున్న వృత్తిని కష్టంగా కాకుండా ఇష్టంగా పని చేస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఉపాధ్యాయులు సరస్వతి, గోపాల్ ,గోపికృష్ణ, యాదయ్య ,నరసింహ, ఫక్రుద్దీన్ ,హనుమంత్ రెడ్డి, అంజయ్య, అటెండర్ మల్లయ్యలను సన్మానించారు. ఈపూర్వ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్పస్వామి కళ్యాణోత్సవాలు



బీరప్ప జాతరలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు

**యాచారం, జూన్ 9, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో కామరాతీ బీరప్పస్వామి కల్యాణ ఉత్సవాల (బీరప్ప జాతర)ను భక్తిశ్రద్ధలతో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో వివిధగ్రామాల నుండి కురుమసంఘం నాయకులు, జాతర నిర్వాహకులు, నియోజకవర్గం గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ ఎత్తున పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్తు వెంకటరమణరెడ్డి, కార్నాటి రమేష్‌గౌడ్, చీరాల రమేష్, పచ్చ బాషా, రాజేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, గిరిగే ఐలయ్య, చంద్రయ్యా, కాలే మల్లేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యకులు నిట్టు జగదీష్, బన్నె శ్రీశైలం, ఎండి కాజు, శివ, సాయి, నాగరాజు, శంకర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగించుకోండి

-మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్

**కేశంపేట, జూన్ 9, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్యశిబిరాన్ని గ్రామస్థులు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు. లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్. మంగళవారం ఉదయం 9 గంటలకు కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో హెల్త్ క్యాంపును కీ.శే. పి.వెంకటరెడ్డి, కీ.శే. గోగు దేవకమ్మ, గోగు వెంకటరెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ మిత్రులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## కబ్జాలో ఉన్న భూమిని గుగుల్ మ్యాప్‌లో చేర్చండి



రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**నవాబుపేట, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పూలపల్లి, మీనపల్లికలాన్ గ్రామాల్లో సోమవారం రెవెన్యూసదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా మొత్తం 81 దరఖాస్తులు అధికారులకు అందాయి. పూలపల్లిలో 34, మీనపల్లికలాన్‌లో 47 దరఖాస్తులు వచ్చాయి. ఈనేపథ్యంలో పూలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 1 నుండి 130 వరకు దాదాపు 100సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వం గూగుల్‌మ్యాప్‌లో చేర్చలేదని పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ దృష్టికు తీసుకు వచ్చామని అయినా సమస్య పరిష్కారంకాలేదని ప్రభుత్వం ఈసమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, ఆర్ఐ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమం




బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు

**యాచారం, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రభుత్వపాఠశాల బలోపేతానికి ప్రజలందరూ సహకరించాలని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నందనపర్తి ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నందివనపర్తిగ్రామంలో బడిబాట నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి, బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించారు. అధునాతన గ్రంథాలయంతోపాటు డిజిటల్ క్లాస్‌రూమ్ సౌకర్యాలను గురించిన కరపత్రాలు పంచారు. మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమపిల్లలను ఎన్రోల్ చేయాల్సిందిగా తల్లిదండ్రులను కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సహదేవ్, నాగలక్ష్మి, అనిత, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కొడంగల్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:** భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం కస్తూర్‌పల్లి, ఇందనూర్ గ్రామాల్లో రెవెన్యూసదస్సులు నిర్వహించారు. రైతులనుంచి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూసదస్సుల్లో రైతులు భూసమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో 27దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**కంటోన్మెంట్, జూన్ 9 ప్రభాతవార్త:** బోయిన్ పల్లి, బాపూజీ నగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని శ్రీగణేష్ హామి ఇచ్చారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించడం పాటు అర్చకులు ఆయనకు ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీపోచమ్మ ఆలయ 15వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

**కంటోన్మెంట్, జూన్ 9 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ పోచమ్మ ఆలయ 15వ వార్షికోత్సవం ఘనముగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకం. తీర్థప్ర సాద వితరణ. అన్నదానం కార్యక్రమాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకర్. సంపత్ కుమార్. కనక రాజు. రాము. అజిత్. ప్రేమ్ ముదిరాజ్. శ్రీ కాంత్. బాలకృష్ణ. నాగరాజు. మురళి పాల్గొన్నారు.

# స్టైఫండ్ కోసం ధర్నాచేసిన మెడికల్ కాలేజ్ విద్యార్థులు

-బెదిరింపులకు పాల్పడుతున్న కళాశాల యాజమాన్యం
-విద్యార్థుల హక్కులను అడిగితే తల్లిదండ్రులకు వార్నింగ్
-విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం




పిఎంఆర్ మెడికల్ కళాశాల ముందు అందోళన చేస్తున్న మెడికల్ పిజి విద్యార్థులు

**చేవెళ్ల, జూన్ 9, ప్రభాతవార్త:** పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో పిజి చదువుతున్న విద్యార్థులకు గత మూడు నెలలుగా స్టైఫండ్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తమకు స్టైఫండ్ ఇవ్వాలని కళాశాల యాజమాన్యంకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని, స్టైఫండ్ కోసం కళాశాల యాజమాన్యంను నిలదీస్తున్న విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటన చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో సోమవారం జరిగింది. పెద్ద ఎత్తున పిజి విద్యార్థులు కళాశాల ముందు ధర్నాచేశారు. తమకు న్యాయం చేయాలని అందోళనచేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు రావాల్సిన స్టైఫండ్‌ను ఇవ్వాలని శాంతియుతంగా అందోళన చేస్తున్నామని, తమను కళాశాల యాజమాన్యం చిన్నచూపు చూస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. కళాశాలలో పిజిచేస్తున్న విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వకపోవడమే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం వార్నింగ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని విద్యార్థులు ప్రశ్నించారు. కళాశాలలో పిజి చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్టైఫండ్‌ను ఇవ్వాలని డీన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన స్టైఫండ్‌ను ఇవ్వడంలేదన్నారు. తమకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇవ్వాల్సిన స్టైఫండ్‌ను ఇవ్వక కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇస్తున్న విధంగా ఫుల్ ఫీజును చెల్లించిన విద్యార్థులకు స్టైఫండ్‌ను ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలున్నప్పటికీ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాలలో పిజి చదువుతున్న విద్యార్థులకు స్టైఫండ్‌ను చెల్లిస్తున్నారని, కేవలం చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల యాజమాన్యం మాత్రం వారి కళాశాల విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైఫండ్‌ను మాత్రం చెల్లించడంలేదని విద్యార్థులు అందోళన వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు నిబంధనల ప్రకారం విద్యార్థులకు స్టైఫండ్‌ను ఇవ్వాలని నిబంధనలున్నప్పటికీ కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని అరోపించారు. కళాశాలల యాజమాన్యంకు రాజకీయ పలుకుబడి ఉండటంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, విద్యార్థులకు రావాల్సిన స్టైఫండ్‌ను ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## భూభారతి చట్టంతో భూములకు భద్రత

-మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం



దరఖాస్తును అందజేస్తున్న వస్పుల శ్రీశైలం

**ఆమనగల్లు, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో రైతుల భూములకు పూర్తిభద్రత లభిస్తుందని మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు. రైతులు ఇబ్బందులుపడకుండా భూసమస్యలకు మోక్షం కలిగించేందుకే ప్రభుత్వం కొత్త చట్టం ప్రవేశపెట్టిందన్నారు. సోమవారం పట్టణంలోని రైతువేదికలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహనసదస్సులో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం పాల్గొని మాట్లాడారు. భూభారతిచట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ధరణి స్థానంలో కొత్తం చట్టం తీసుకొస్తామని చెప్పి కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ రైతుసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగావచ్చి భూసమస్యలపై దరఖాస్తులను తీసుకుంటున్నారని ఈసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎమ్మార్వో లలిత, ఆర్ఐ సంపత్‌కుమార్, ధరణి ఆపరేటర్ శారద, మంజుల, ఆరిఫ్, మహేష్, గణేష్‌లు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సన్మానం

**వివేకానంద నగర్ కాలనీ, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, సీనియర్ కాంగ్రెస్ నేత అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి వరించడంతో సోమవా రం గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తరువాత ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్‌గా ఉన్న ఆయనకు మంత్రి పదవి లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, నాయకులు కుమార్ యాదవ్, సంజీవరావు, శివరాత్రి యాదగిరి, బొల్లం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేప ప్రసాదం వేయించుకున్న కార్పొరేటర్

**అఫ్జల్‌గంజ్, జూన్ 9, ప్రభాతవార్త:** మృగ శిర కార్తెను పురస్కరించుకుని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ చేప ప్రసాదాన్ని వేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదాన్ని వేయించుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని వర్గాల అధికారులు సమన్వయంతోవ్యవహరించినట్లు చెప్పా రు.ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు ఆల్పహారం,మంచినీటి ప్యాకెట్లు రోగి వెంట వచ్చిన వారికి అందచేయడం అభినందనీయమన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను కూల్చొద్దు : సిపిఎం

**అడ్డగుట్ట, జూన్ 9 ప్రభాతవార్త:** అడ్డగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్‌ను కూల్చాలనుకోవడం ప్రభుత్వ నిధులు వృథా చేయడమేనని సీపీఎం సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి ఎం.అజయ్‌బాబు తెలిపారు. ఈభవనాన్ని కూల్చొందని కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బనల్ సెంటర్‌ను కూల్చి కేవలం 35 పడకల ఆసుపత్రిని నిర్మించాలనుకుంటున్నా రని తెలిపారు. దాదాపు మరో 40 సంవత్సరాల వరకు ఉపయోగపడే భవనాన్నికూల్చి కొత్తది నిర్మించాలనుకోవడం తగదన్నారు. ఆక్రమణకు గురైనస్థలాలు ఉన్నాయని, వాటిలో ఆస్పత్రిని నిర్మించాలని కోరారు.

## మున్సిపల్ బిజెపి కమిటీలో కొత్త నియమాకం



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు సురేశ్‌నాయక్

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన వికసిత భారత్ అమృతకాలంలో చేపట్టిన సేవ, సుపరిపాలన పేదల సంక్షేమంపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు నానావత్ సురేశ్‌నాయక్ అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో జరిగిన బిజెపి కార్యవర్గ సభ్యుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రధానిగా 11సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈసందర్భంగా పోచారం మున్సిపల్ బిజెపి కమిటీలోకి పలువురు కొత్తవారికి పదవులు అప్పగించినట్లు పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్‌నాయక్ తెలిపారు. పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా మేకల చంద్రికరెడ్డి, వరికుప్పల యాదగిరి, మంకోజు కనకచారి, గొరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా కోన మల్లేశ్, సాయిరాజ్‌నాయక్, రేతి వెంకటేశ్, కార్యదర్శులుగా గంజీ వంశీకుమార్, ఇటుకల సరిత, నూతన్ మిశ్ర, బండారు రవిశంకర్, కోశాధికారిగా ఎం.మల్లేశ్ తదితరులను నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు ఎన్.బిక్కునాయక్, పార్టీ మున్సిపల్ ఇంఛార్జీ రాసాల నర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్‌కురుమ, నాయకులు గొంగళ్ల బాలేశ్‌కురుమ, రాజారమేశ్ పాల్గొన్నారు.

## కుస్తీ పోటీ విజేతలకు సన్మానం

**సికింద్రాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** కుస్తీ పోటీలలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన సికింద్రాబాద్ నియోజకవర్గం మైలార్‌గడ్డ ప్రాంత నివాసులు పవన్‌కుమార్, గణేష్‌లను మైలార్‌గడ్డలోని మారుతి వ్యాయమ శాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. వీరిద్దరు మారుతీ వ్యాయామ శాలలోనే ప్రాక్టీస్ పొందుతుంటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంఎన్ కుమార్, మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిలు మాట్లాడుతూ 1946లో ప్రారంభించిన మారుతీ వ్యాయమ శాలలో అనేక మంది శిక్షణ పొంది అనేక మెడల్స్ సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో పోటీలలో విజయం సాధించిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎంతో చరిత్ర గల మారుతీ వ్యాయమశాల ఇప్పటి ఆదే ఊపులో కొనసాగుతుందని వివరించారు. ఈ వ్యాయామశాలలో ప్రాక్టీస్ చేసిన వారు విజయాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ శ్రీను, జాసువా, బ్యాంక్ రమేష్, హరీష్, గిజు శ్రీనివాస్, మాస్టర్‌లు పాల్గొన్నారు.

## మంచుకొండ ఫౌండేషన్ సేవలు అభినందనీయం


**సికింద్రాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** గాంధీ ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయార్థం ప్రత్యేకంగా మంచి నీటి ఫిల్టర్లు అందించిన మంచుకొండ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ రాజ కుమారి అన్నారు. మంచుకొండ ఫౌండేషన్ గాంధీహాస్పిటల్‌కి అందించిన ప్రత్యేక నీటి ఫిల్టర్లను ప్రారంభించారు. అనంతరం మాట్లాడు తూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు తమసేవలను మరింత విస్తరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి, ఆర్‌యంఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మేనేజింగ్ డైరెక్టర్ మంచుకొండ ప్రకాశం, డాక్టర్ నవీన్, శ్రవణ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్ అభివృద్ధికి కృషి : కొంతం దీపిక

**అడ్డగుట్ట,జూన్ 9 ప్రభాతవార్త:** మోండా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవా రం ఆమె ఈసస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో జలమం డలి, జిహెచ్‌ఎంసి ఇంజనీర్లతో కలిసి ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమ స్యలను తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని ఇంజనీర్లకు తెలిపారు.

# టిబి ముక్త్ భారత్ అభియాన్ పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్రయాదవ్



టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న జిల్లా టిబి డాక్టర్ రవీంద్రయాదవ్

**ధారూరు, జూన్ 9, ప్రభాతవార్త:** టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కెరెల్లి పిహెచ్‌సి సబ్ సెంటర్‌లో ఆయన క్షయ వ్యాధి, ఇతర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిని గుర్తించడం సరైన చికిత్స అందించడం ప్రజలలో మధుమేహం, హెచ్ఐవి, క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారికి వ్యాధుల ను గుర్తించి పరీక్షలు చేయిస్తామన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ఆరు నెలల వరకు ఉచిత మందులు, నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డాక్టర్ మేఘన, సిహెచ్‌ఓ మహమ్మద్ అలీ, హెల్త్ ఎడ్యుకేటర్ రేణు కుమార్, ఎంఎల్ హెచ్‌పి శివాని, ఎస్‌టిఎస్ అశోక్, రాజేందర్, నరేందర్, ప్రీతం, నిహారిక, సునీత, లక్ష్మి, సుజాత, గమ్మమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బడిబాట

**షాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** షాబాద్ మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బొబ్బిలిగామ గ్రామంలో నిర్వహించిన ఇంటింటిసర్వేలో మండలవిద్యాధికారి లక్ష్మణ్ ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వబడులలో విద్యార్థులసంఖ్యను పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు గ్రామం నుంచి వివిధ ప్రయివేటు పాఠశాలకు వెళుతున్న 12మంది విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయ్యారన్నారు. ప్రభుత్వబడులలో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులైన వారని, విద్యార్థుల చదువువిషయంలో ఉపాధ్యాయులు బాధ్యతతో ఉంటారన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించాలని, తల్లిదండ్రులు విలువైన డబ్బులను ఆదా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా హైతాబాద్ లోగల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వసంత ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ కావలి చంద్రశేఖర్, హైతాబాద్ మాజీ సర్పంచ్ ఖజామియా పటేల్, హైతాబాద్ గ్రామకమిటీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కావలి శ్రీరాములు, ప్రవీణ్, రవి, నరసింహులు, గౌస్ పాషా, సత్తయ్య, యాదయ్య, కృష్ణ, గ్రామ కార్యదర్శి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, పిఏసిఎస్ చైర్మన్ నర్సమ్మ, ఉపాధ్యాయులు రాజమూరి జైపాల్‌రెడ్డి, తాహిర్ అలీ, శ్రీనివాస్, హేమలత, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంలను ధ్వంసం చేసిన కేసులో 15 మంది అరెస్ట్

**మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 9, ప్రభాతవార్త:** జంతు కళేబరాలు, చర్మాలను వాహనాలలో తరలిస్తున్న డిసిఎంలను కొంతమంది దగ్ధం చేశారు. వాహనాల సిబ్బందితో పాటు పోలీసులపై దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ కథనంప్రకారం, జల్‌పల్లికి చెందిన కొంతమంది యువకులు రెండు డిసిఎంలలో జంతువుల ఎముకలు, జంతు చర్మాలు పాతబస్తీ చందూలాల్ బారాదరి నుంచి జల్‌పల్లికి తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జల్‌పల్లిలోని పలు ప్రాంతాలకు చెందిన దాదాపు నలభైమంది వాంబే కాలనీ చౌరస్తా వద్ద డిసిఎం వాహనాలను అడ్డుకుని జంతు చర్మాలు, కళేబరాలు ఎక్కడికి తరలిస్తున్నామ్నరని నిలదీశారు. ఆవులను రక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈవిషయంలో వారిమధ్య వివాదం చోటు చేసుకుంది. డిసిఎంలకు చెందిన ఒక డ్రైవర్‌పై దాడి చేశారు. డిసిఎంల అద్దాలు, డోర్‌ను ధ్వంసం చేసి నిప్పు అంటించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్లు రప్పించి మంటలను ఆర్పివేశారు. కాగా ఓవర్గానికి చెందినవారు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించేందుకు వచ్చారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పి పోలీసులు వారికి నచ్చ జెప్పటంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కేసులో జల్‌పల్లిలోని పలు ప్రాంతాలకు చెందిన 15 మందిని అరెస్ట్ చేసి చర్లపల్లి జైలుకు పంపించామని ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఇఓకు వినతి

**నార్సింగి, మే 9 ప్రభాతవార్త :** గండిపేట మండలం లో ఉన్న అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవా రం ఏఐటియుసి నాయకులు గండిపేట మండల ఎంఇఓ విజయ్ కుమార్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు మల్లేష్ మాట్లాడుతూ గండిపేట మండ లంలోని చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవని, ఇరుకైన గదులలో విద్యార్థులను కూర్చోబెడు తున్నారని, ఫీజులు మాత్రం పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలకు చెందిన బస్సులకు సరైన ఫిట్‌నెస్‌లు కూడా లేవని, ఎక్కువ మంది విద్యార్థులను బస్సులలో కూర్చోబె డుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడు స్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని మల్లేష్ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర య్య, బాబురావ్, శ్రీను, శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి

**కంటోన్మెంట్,జూన్ 9 ప్రభాతవార్త:** అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ పోచమ్మ ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బానుక మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు శంకర్, సంపత్, కనకరాజు, అజిత్, రాము, ప్రేమ్ ముదిరాజ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వచ్చే సమస్యలపై జోనల్ కమిషనర్‌తో చర్చించిన జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, జూన్ 9 ప్రభాతవార్త** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ, రోడ్లు,శానిటైజేషన్ సంబందిత పనులను అధికారులు సకాలంలో చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంచార్జి వి.జగదీశ్వం గౌడ్ కోరారు. ఈ మేరకు శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ హేమంత్ భోర్ఖడేకు వినతిపత్రాన్ని అందించారు. సోమవారం శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాల యంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడేను కలిసిన జగదీశ్వర్‌గౌడ్ నియోజక వర్గ పరిధిలోని అనేక డివిజన్లలో నెలకున్న సమస్యలను, ఆయాడివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆర్జీలను పరిష్కరించటంలో విజయవంతంగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా వచ్చే వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై అధికారులు ముందుగానే జాగ్రత్త వహించాలని, పెండింగ్ పనులను పూర్తిచేయాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ కళాశాలలను సందర్శించిన బిజెపి నేతలు...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 9, ప్రభాతవార్త** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యం లో కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను సోమవారం భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవ రం కాంతారావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న మెరుగైన విద్యా విధానాన్ని, అడ్మిషన్ల ప్రక్రియను సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆయన ప్రత్యే కంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థలకు విద్యార్థుల వలసలు పెరుగేలా నూతన సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించేందుకు ఏఐ ఆధారిత డిజిటల్ విద్యాబోధన అమలు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, ఆటస్థలంతో పాటు లైబ్రరీ వ్యవస్థను మెరుగు పరచాలని ఈ సందర్భంగా కాంతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినోద్ కుమార్ గౌడ్, భగవంత్ రెడ్డి, గోపి, సూరిబాబు, వెంకటరమణ, జగదీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా

-సంతోష్ యాదవ్

**అడ్డగుట్ట,జూన్ 9 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన కుమ్మరిగూడలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తెచ్చారు.